

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,25 మే 2025

8 పేజీలు


### ఆర్అండ్‌బి యార్డు దుర్వాసన సమస్యకు

# శాశ్వత పరిష్కారం

-రూ.5.72 కోట్లతో లెగసీ వేస్టు మేనేజ్మెంటు ప్లాంట్‌కు శ్రీకారం

-రాష్ట్రం,కేంద్రం,నగరపాలక సంస్థ సహకారంతో ఏర్పాటు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : రాజమండ్రిలోని ఆర్అండ్‌బి కంపోస్టు యార్డు సమీపంలోని ప్రజలు దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు)చెప్పారు. రూ.5.72 కోట్లతో పేపర్ మిల్లు ఎదురు రోడ్డులోని డంపింగ్‌యార్డులో ఏర్పాటు చేసిన లెగసీ వ్యర్థాల నిర్వహణ (వేస్టు మేనేజ్మెంటు) ప్లాంట్‌నుశనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ...బయోట్రీట్మెంట్ అయ్యాకచిన్నవ్యర్థం కూడాఉండదని అన్నారు.రాష్ట్రం,కేంద్రం, నగరపాలక సంస్థ సహకారంతో ఈకార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.ప్లాంట్‌ఏర్పాటు ఆరునెలల్లో పూర్తవుతుందని, అక్టోబరు 2 నాటికి స్థానిక 42,45,46 వార్డుల ప్రజలు దుర్వాసన నుంచి ఉపశమనం పొందుతారని అన్నారు. కాకినాడ మాదిరి రాజమండ్రిలో కూడా జిందాల్‌తో ఒప్పందం చేసుకుంటామని, ఇప్పటికే ప్రభుత్వంతో ఎంవోయూ అయిందని, మంత్రి నారాయణ ఆరుఎకరాల్లో దీనికోసం చర్యలు చేపడుతున్నారని ఆయన చెప్పారు. కమిషనర్ దృష్టి సారించారని, ఇది అమలు జరిగితే సాయంత్రం ఇళ్ళలోనివ్యర్థాలను ఎప్పటికప్పుడుతరలించి ట్రీట్మెంట్ చేస్తారని ఆయనతెలిపారు.క్వారీ ప్రాంతంలోని చౌడేశ్వరి నగర్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆర్.అండ్‌బి సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాలునుగతప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు రూ.50లక్షలతో తిరిగి బాగుచేయిస్తున్నామని చెప్పారు. ఈప్రాంతంలోని 5వేల మంది ప్రజలకు ఉపయోగ పడేవిధంగా రైతుబజారు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో నగరపాలకసంస్థ అధికా రులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కరోనా పట్ల భయం వద్దు..

# అప్రమత్తంగా ఉందాం

- ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది... అండగా ఉంటుంది

- వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుందాం : మంత్రి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : కరోనా పట్ల ఆందోళన వద్దు.. కానీ అప్రమత్తంగా ఉండాలి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలు తీసుకొని కరోనా వైరస్ నిర్మూలనకు కృషిచేద్దాంఅని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టిసుభాష్ పేర్కొన్నా రు. కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామంకు చెందిన సలాది వెంకట్రావు (64)అనే వ్యక్తికి కరోనా పాజిటివ్ రావడంతో ప్రజలుఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంత్రిసుభాష్ స్పందించారు.ముఖ్యపనుల విషయమై అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. సత్యవాడకు చెందిన సలాది వెంకట్రావుకు రాపిడ్ టెస్టులోను, ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌లోనూ కరోనా పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో, ఆయనతో పాటు, వారికుటుంబ సభ్యులకు కూడా కాకినాడ ప్రభుత్వసామాన్య ఆసుపత్రిలో ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌లు చేసేందుకు తరలించామన్నారు. కరోనా వైరస్‌పై ప్రజల్లో అవగాహన కోసం ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోను మాట్లాడి వైద్య సిబ్బందిని అప్రమత్తంచేశామని,ప్రజలు స్వచ్ఛందంగా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, జనరద్దీ ఉన్న



ప్రాంతాల్లో మాస్కులు ధరించాలిఅని కోరారు. కరోనా పాజిటివ్ వచ్చిన వెంకట్రావుకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. కరోనా వైరస్ తేలికపాటి లక్షణాలు మాత్రమే ఉన్నాయని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తెలిపారు అన్నారు. ప్రజలు భయాందోళనకు

- తరువాయి 2లో..

### తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణలో

# మంత్రి దుర్గేష్ పాత్ర అభినందనీయం

- తెలుగు వర్సిటీకి వెలుగు తేవడంలో మంత్రి దుర్గేష్ చొరవను కొనియాడుతున్న భాషాభిమానులు, సాహితీవేత్తలు, పండితులు, గోదావరి జిల్లాల ప్రజలు
- చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధానికి విశ్వవిద్యాలయ సాధనపై కేబినెట్ దృష్టికి మంత్రి దుర్గేష్ అనేక ప్రతిపాదనలు
- ఎట్టకేలకు రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం
- తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : తెలుగుసాహిత్యం,సాంస్కృతిక వైభవంవిరాజిల్లిన రాజమహేంద్రవరానికి తెలుగువిశ్వవిద్యాలయం పునరుద్ధరణలో మంత్రి కందులదుర్గేష్‌పాత్ర అభినందనీయమని పలువురు సాహితీవేత్తలు,భాషాభిమానులు,గోదావరి జిల్లాల ప్రజలు కొనియాడుతున్నారు. గత ప్రభుత్వం ఈ సాహిత్య పీఠంపై దృష్టి పెట్టకపోవడంతో శిథిలావస్థకు చేరుకొని చీకటి సంతరించుకున్న నేపథ్యంలో చారిత్రక, సాంస్కృతిక,కళా రాజధాని రాజమహేంద్రవరానికి వెలుగులు తెచ్చేందుకు విశ్వ విద్యాలయ సాధనకు తనదైన శైలిలో మంత్రి కందుల దుర్గేష్ చేసిన విశ్వ ప్రయత్నాలకు మార్గం సుగమం అయింది. విశ్వ విద్యాలయ ఆవశ్యకతను పలు మార్లుకేబినెట్ దృష్టికి తీసుకెళ్లి విజయవంతం కావడంలో సఫలీకృతులయ్యారు. మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజా ప్రతినిధుల సహకారం వల్ల రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖచేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఎట్టకేలకు రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రధాన కేంద్రం పునరుద్ధరణకు నోచుకోనుంది. రానున్న రోజుల్లో తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల పరిరక్షణకు నిలయంగా ఈ విశ్వవిద్యాలయం పనిచేయనుంది. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటమే గాక వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకునే అవకాశముంది.రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉనికి కోల్పోవడంతో తిరిగి వర్సిటీని సాధించేందుకు మంత్రి కందుల దుర్గేష్ చేసిన ప్రయత్నాలు

- తరువాయి 2లో..

### శ్రీ లాస్య ద్వారా

# ఉత్తమమైన వైద్య సేవలు

– డా.రాయుడు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : నగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీలాస్య హాస్పిటల్ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా. రాధిక, డా. త్రిమూర్తులు రాయుడు దంపతులను నగర ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖ, వివిధ రోటరీ క్లబ్బుల సభ్యులు మరియు వివిధ స్వశ్చంద సేవా సంస్థలకు చెందిన వ్యక్తులు ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వపు కోశాధికారి శ్రీ లాస్య హాస్పిటల్ అధినేత డాక్టర్ రాయుడు మాట్లాడుతూ గత పదేళ్లుగా విజయవంతంగా వైద్య సేవలను అందిస్తున్న శ్రీలాస్యహాస్పిటల్ ద్వారా,చర్మం,

- తరువాయి 2లో..

# ఆదివాసీ జేఏసీ దీక్షలకు పీడి, పీఈటిలు మద్దతు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలని ఆదివాసీ జేఏసీ చేస్తున్న దీక్షలకు పీడి, పిఈటిల అసోసియేషన్ నాయకులు శనివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా 10వ రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమానికి ఆదివాసీ జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రిలే నిరాహార దీక్షలకు హాజరైన వారికి పూలమాలలు వేసి స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి అల్లూరి సీతారామరాజు జిల్లా పీడి, పిఈటిల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ వి.కృష్ణారావు మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ నుండి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ టీచర్ పోస్టులు మినహాయించి, తక్షణమే 100శాతం స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(టిఏసి) ఏర్పాటు చేసి తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, రాష్ట్రంలోని ఐటిడిఏలు ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పీడి, పిఈటీల అసోసియేషన్ జిల్లా నాయకులు కె.తిరుపతిరావు మాట్లాడుతూ ఆదివాసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భారత రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్డ్‌లోని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పేరా -4 ప్రకారం (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగ పట్టభద్రుల భవిష్యత్తును కాపాడాలని టి.ఏ.సి. కమిటీ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రిలే నిరాహార దీక్షలు కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఎం.చిన్నస్వామి రెడ్డి, కొమరం కిషోర్ బాబు దొర, కె.మంగాయమ్మ, కలుముల పోతురాజు, ఎం.సుగుణ దొర, కె.కుమారి, కె.రామకృష్ణ దొర, ఎం.శశి కాంత్ రెడ్డి, వై.సీతమ్మ, కె.గౌరమ్మ, కె.భవాని, ఎస్.ఇంద్రారెడ్డి, పండా పవన్ కుమార్ దొర, మడకం వీర వెంకట వరప్రసాద్ దొర, చవలం శుభకృష్ణ దొర, ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, కుంజం అగ్గిదొర, కత్తుల ఆదిరెడ్డి, కుంజం రాంబాబు, కుర్సం ఫకీర్ దొర, గంటిమల్ల సత్యనారాయణ, పొడియం పండు దొర పాల్గొన్నారు.

# ఏజెన్సీలో రూ.7,50,000లు విలువైన గంజాయి పట్టివేత

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రూ.7,50,000 లు విలువైన గంజాయిని పట్టుకున్నట్టు రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ శనివారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్‌లో మారేడుమిల్లి సర్కిల్‌లోని గుర్తేడు పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పీ జి సాయి ప్రశాంత్ ఆదేశాలు మేరకు గుర్తేడు ఎస్సై కె.పార్థసారధి, మారేడుమిల్లి సిఐ సిహెచ్.గోపాలకృష్ణ కు రాబడిన సమాచారము మేరకు ఎడ్లకొండ రోడ్డులో రైడ్ చేసి గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు మహిళలు, ఒక యువకుడుని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఇండికా విస్టా కారు, 150 కేజీల గంజాయి పాకెట్స్ (విలువ రూ 7,50,000 రూపాయలు), నగదు రూ.10,000లు, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ కాబడిన వారిలో సోబరతిన్స్, ఎండీ జాహిద్, షర్మిల బవానా పోస్ట్, బవానా జిల్లా, నార్త్ వెస్ట్ ఢిల్లీ వారిని అరెస్ట్ చేసామని తెలిపారు. రంపచోడవరం డిఎస్పి జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో మారేడుమిల్లి సిఐ సిహెచ్.గోపాలకృష్ణ



దర్యాప్తు చేస్తున్నారు. పై ముద్దాయిలు ఎవరికి అనుమానం రాకుండా సంవత్సరం నుంచి రెండు సంవత్సరములు వయసు గల చిన్నపిల్లలను వారితో పెట్టుకుని గంజాయి రవాణా చేస్తున్నారు. ముద్దాయిలను రిమాండ్ రిపోర్టుతో రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

# బెజవాడ బెబ్బులి వంగవీటి రంగా





- తాడిపూడిలో రంగా విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బందారు
- ముఖ్య అతిథిగా తనయుడు వంగవీటి రాధ

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బెజవాడ బెబ్బులి వంగవీటి మోహనరంగా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.శనివారం మండల పరిధిలోని తాడిపూడి గ్రామంలో వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వంగవీటి మోహన రంగ తనయుడు వంగవీటి రాధా, కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రంగా అభిమానులను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లడుతూ బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం వంగవీటి మోహన రంగా అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ముఖ్యఅతిథి వంగవీటి రాధా మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ అక్రమాలు జరిగిన నేనున్నానంటూ పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల పక్షాన పోరాడి అశువులు బాసిన మహనీయుడు తన తండ్రి వంగవీటి మోహనరంగా అని అన్నారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ లక్షలాది మంది అభిమానుల హృదయాలు గెలిచిన వంగవీటి మోహన రంగా చిరస్మరణీయుడు అని అన్నారు.తాడిపూడిలో వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన వంగవీటి రాధాకు కోనసీమ ముఖద్వారం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్దఎమ్మెల్యే సత్యానందరావు పూలమాలలు, దుశ్శాలువా లతో వంగవీటి రాధకు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులుముదునూరి వెంకటరాజు,కూసంపూడి రామకృష్ణం రాజు, కూటమినాయకులు, రంగా అభిమానులు, తాడిపూడి నాయకులు పాల్గొన్నారు.

# కరోనా పట్ల భయం వద్దు.. అప్రమత్తంగా ఉందాం

మొదటిపేజి తరువాయి

గురికావాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా కరోనా వైరస్ లక్షణాలు జలుబు, దగ్గు, జ్వరం కనిపిస్తే ఆసుపత్రికి వెళ్ళి, పరీక్షలు చేయించుకుని తగినవైద్యసేవలు పొందాలని కోరారు.దీనికి సంబంధిం చిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణలో మంత్రి దుర్గేష్ పాత్ర అభినందనీయం

మొదటిపేజి తరువాయి

ఫలించాయి. ఈ సందర్భంగా గోదావరి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మంత్రి కందుల దుర్గేష్ ను పలువురు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి,తెలుగు కళలకు పూర్వ వైభవం వస్తుందనే అభిప్రాయం రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతుండటం శుభపరిణామం.ఎందరో పండితులను తీర్చిదిద్దిన బొమ్మూరులోని పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాల యానికి మంచి రోజులు ప్రారంభమయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆవశ్యకతను పరిగణలోకి తీసుకొని తమ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదంతెలిపేందుకు కృషి చేసినసీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ లాస్య ద్వారా ఉత్తమమైన వైద్య సేవలు


మొదటిపేజి తరువాయి

జుట్టు సంబంధిత చికిత్సలు, అందాన్ని మెరుగుపరిచే ఎస్తటిక్ చికిత్సలలో అందించడంలో అగ్రగామి గా గుర్తింపుపొందిందన్నారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు ఉత్తమమైన అత్యాధునిక చికిత్సలు, సురక్షిత సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాక మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలకు సకాలంలో వైద్య సేవలు అందించడం కోసంకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని డాక్టర్ రాధికపట్ల అభిమానాన్ని చాటుకుంటూ మహిళామణులు అభినందనలు తెలపడం శ్రీలాస్యహాస్పిటల్ చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని డాక్టర్ రాయుడు అన్నారు. వైద్య వృత్తి చేపట్టడం సమాజ సేవలో అగ్రగామిగా ఆయన అభివర్ణిస్తూ ప్రజా ఆరోగ్యసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని డాక్టర్ రాయుడు అన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులను కూడా అందజేస్తూ సామాజిక బాధ్యతను తాను నిర్వహిస్తున్నామన్న ఆత్మ తృప్తి కలుగుతోందని ఆయన చెప్పారు. చర్మ సంబంధ వ్యాధుల పట్ల యువతీ యువకులతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక సదస్సులను నిర్వహించడమేకాక అత్యధిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని డాక్టర్ రాయుడు చెప్పారు. కోవిడ్ వంటి మహమ్మారి వ్యాధి పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న ముందస్తు అవగాహన కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకు వెళ్ళడానికి తప్పక కృషి చేస్తామని ఆయన అన్నారు. శ్రీలాస్య హస్పిటల్‌లో అనేక వైద్య సేవలు అందించడంలో గణనీయమైన ప్రగతిని సాధించామని అన్నారు. భవిష్యత్‌లో మరింతగా వైద్య సేవలను విస్తృతపరగడం జరుగుతుందని డా.రాయుడు ప్రకటించారు. వార్షికోత్సవ సందర్భంగా అభినందనలువారందరికీడ.రాయుడు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## ఆపరేషన్ కగార్ తక్షణం నిలిపివేయాలి

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ కగార్ తక్షణం నిలిపివేయాలని, అమాయక గిరిజనులపై నక్సలైట్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణకాండను ఆపాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు.శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర అధ్యక్షతన ఆర్‌ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ది.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని మోదీ,అమిత్ షా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# సకల శుభాలను అందించే 'శంఖం'



శంఖంలో సకల తీర్థాలు సన్నిధానం ఉంటుంది. వరుణుడు అగ్రభాగంలో గంగా సరస్వతి శంఖం మధ్యభాగంలో చివరిభాగంలో ప్రజాపతి మరియు సూర్య చంద్రులు ఉంటారు. ఇంత శ్రేష్టమైన శంఖం నిత్యము పూజించడం ద్వారా అనేక ప్రయోజనాలు మనం పొందగలము. దేవుడి పూజ సమయంలో సాలిగ్రామాల కు అభిషేకం చేయాలంటే కేవలం శంఖం ద్వారానే చేస్తేనే అది పవిత్రత చేకూరడమే కాక తీర్థంగా మనకి ఇస్తారు. అదే శంఖానికి బంగారు లేదా వెండి తో అలంకారం చేసింది ఉపయోగిస్తే మరింత విశేషంగా ఉంటుంది. శంఖములో సదా దైవ శక్తి సన్నిహితమై ఉంటుంది. శంఖానికి భగవంతునికి అవినాభావ సంబంధం ఉంది. దేవుని పూజలో శంఖానికి అగ్రస్థానం ఇస్తారు. కృష్ణాష్టమి సమయములో కృష్ణుడికి ఇచ్చే అర్ఘ్యము శంఖముతోనే ఇవ్వడం అనేది ఒక ఆచారంగా మన హైందవ ధర్మములోనూ ఉన్నది. యతీశ్వరు లు సైతం సాలిగ్రామఅభిషేకాలలో శంఖంతోనే నిర్వహిస్తారు భగవంతునికి పంచామృతాభిషేకం చేసే సమయంలోను శంఖం ద్వారానే భగవంతునికి అభిషేకం చేయడం సంప్రదాయం. శంఖంలో లక్ష్మీదేవి సన్నిధానం ఉంటుంది అందుకే నైవేద్య సమయంలో శంఖములోని నీటిని ప్రోక్షణ చేసి భగవంతునికి నివేదన చేస్తారు. శంఖముతో శుద్ధమైన మీరు మరియు తులసి దళముతో కలిపి భగవంతునికి పూజా కార్యక్రమాలలో వినియోగం చేస్తారు. మనం గంగాది పవిత్ర పుణ్య నదుల్లో స్నానము ఆచరించడం ద్వారా లభించే పుణ్యానికి అనంతపట్టు పుణ్యము శంఖము ద్వారా పవిత్ర నదులలోని నీటిని సాలిగ్రామానికి అభిషేకము చేసి తీర్థముగా స్వీకరిస్తే మనం పొందగలము. ఈ విషయాన్ని పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు వారివారి ప్రసంగాలలో ప్రస్తావించి ఉన్నారు. ముఖ్యంగా ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామిజి తమ ప్రసంగంలో శంకోదకము ద్వారా లభించే పుణ్యము విశేషంగా ప్రస్తావించడం మనమందరం విన్నాము. శంఖములో రెండు రకాలు ఉన్నాయి అవిఏడబురి శంఖము మరియు బలమురి శంఖముగా ప్రస్తావించవచ్చును దేవుడు అభిషేకాలలో ఎడమూరు శంఖాన్ని వినియోగిస్తారు. బలమురి శంఖాన్ని దైవ శక్తిగా భావించి దేవుడి మందిరంలో దానిని ఉంచి దానికి సకలోపచారాలు పూజ నిర్వహించే సంప్రదాయం మనలో ఉంది. శంఖం ఎంత పవిత్రమైందంటే భగవంతునికి హారతి ఇచ్చే సమయంలో శంఖానికి చూపించి హారతి ఇస్తే అది భగవంతునికి ప్రీతికరం. శంఖాన్ని పూజ చేయడం ద్వారా మానవులు పాపాల నుండి పరిహారము పొందగలరు .శంఖాన్ని ఊదడం ద్వారా ఆస్తమా వంటి రోగాల నుండి విముక్తి పొందడమే కాక వృద్ధాప్యము దరిచేరదని పూర్వీకులు ప్రస్తావిస్తారు.శంఖంఊదడం అనేది ఉడిపి సాంప్రదాయంలో ప్రధానంగా ప్రస్తావించవచ్చు. ప్రాతఃకాలంలోనూ మరియు సాయంకాలంలోనూ తప్పనిసరిగా ఉడిపి పీఠానికి చెందిన గృహస్థల ఇళ్లల్లో శంఖ నాదం తప్పనిసరిగా చేస్తారు. ఇంతటి పవిత్రమైన శంఖాన్ని ప్రతినిత్యము పూజించడం ద్వారా భగవంతుని అనుగ్రహము పరిపూర్ణంగా మనం పొందగలము.

**శుభాలను అందించే 'శంఖం'**

భారతీయ సంస్కృతిలో 'శంఖం'కు ప్రత్యేక స్థానం ఉంది. అఖండ దైవిక వస్తువులలో శంఖం ఒకటి. శంఖం అనేది రెండు సంస్కృత పదాల కలయిక. శం అంటే మంచి అని, ఖం అనగా జలం అనే అర్థం. క్షీరసాగర మథన సమయంలో దేవతలకు వచ్చిన సంపదలలో శంఖం ఒక్కటిగా పురాణాలు చెబుతున్నాయి. లక్ష్మీదేవికి శంఖం సహోదరుడని విష్ణు పురాణం చెబుతోంది. పురాణాల ప్రకారం క్షీరసాగర మథన సమయంలో సముద్రంలో నుంచి వచ్చిన 14 రత్నాలలో శంఖం ఒకటి.

**ఆధ్యాత్మికంగా శంఖం :** శంఖం ఆధ్యాత్మికంగా చారిత్రకంగా కూడా ప్రసిద్ధి చెందింది. దక్షిణావర్త (బనమూరి) శంఖం ఎంతో శ్రేష్ఠమైంది. శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధ సమయంలో పాంచజన్యం అనే శంఖాన్ని పూరించాడు. అదే విధంగా అర్జునుడి శంఖాన్ని దేవదత్తంగానూ, భీముని శంఖం పౌండ్రకం అనీ, యుధిష్ఠరుని శంఖాన్ని అనంత విజయమనీ, నకులుని శంఖాన్ని సుఘోషనామంతో, సహదేవుని శంఖాన్ని మణిపుష్ప అన్న పేర్లతో పిలుస్తారని మహాభారతకథ చెబుతుంది. వైరివర్గంతో యుద్ధానికి తలపడేటప్పుడు శంఖాన్ని పూరించడమన్నది యుద్ధ నియమాలలో ఒకటి.విజయసూచికంగా కూడా శంఖాన్ని పూరించడ మన్నది ఓ ఆచారం. లక్ష్మీ, శంఖం సముద్ర తనయలని విష్ణుపురాణం చెబుతోంది. వరుణుడు, చంద్రుడు, సూర్యుడు శంఖం యొక్క పీఠభాగంలోనూ, ప్రజాపతి ఉపరితలం మీద, గంగా సరస్వతులు ముందు భాగంలో ఉంటారు. విష్ణు మూర్తి దుష్ట శక్తులను పారద్రోలడంలో శంఖాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించాడు. అప్పటి నుంచి విష్ణుమూర్తి ఆయుధాలలో శంఖం ఒకటిగా మారింది.

నిజానికి శంఖం జలాన్ని ఉంచే మంచి కలశంగాను భావిస్తారు. ఇందులో ఉంచిన నీటిని పవిత్ర తీర్థంగా ఉపయోగిస్తారు. శంఖంలో పోస్తేగానీ తీర్థం కాదు అనే నానుడి మనకు తెలిసినదే. నవ నిధులు, అష్టసిద్ధులలో దీనిని ఉపయోగిస్తారు. పూజా, ఆరాధన, య్జ్ఞులు, తాంత్రిక క్రియలలో శంఖాన్ని ఉపయోగిస్తారు. శంఖ ధ్వని విజయానికి, సమృద్ధికి, సుఖానికి, కీర్తి ప్రతిష్టలకు, లక్ష్మీ ఆగమనానికి ప్రతీక, ధార్మిక ఉత్సవాలు, య్జ్ఞులు, శివరాత్రి పర్వదినాలలో శంఖాన్ని స్థాపించి పూజ చేస్తారు. శంఖాన్ని పూజించడంతో పాటు శంఖంతో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభిషేకం చేస్తారు. శంఖాన్ని పూజిస్తారు.శంఖాలలో వివిధ రకాలున్నాయి. దీని ఆకారాన్ని బట్టి దక్షిణావర్త శంఖం, మధ్యమావర్త శంఖంగా చెప్తారు. వీటిలోనూ లక్ష్మీ శంఖం, గోముఖ శంఖం, కామధేను శంఖం, దేవ శంఖం, సుఘోష శంఖం, గరుడ శంఖం, మణిపుష్పక శంఖం, రాక్షస శంఖం, శని శంఖం, రహు శంఖం, కేతు శంఖం, కూర్మ శంఖాలు ఉన్నాయి. భారత యుద్ధ సమయంలో శ్రీకృష్ణుడు పాంచజన్య శంఖాన్ని, ధర్మరాజు అనంత విజయ శంఖాన్ని, భీముడు పౌండ్ర శంఖాన్ని, అర్జునుడు దేవదత్తాన్ని, నకుల సహదేవులు సుఘోష మణిపుష్పక శంఖాలను, విరాటుడు సాత్విక శంఖాన్ని పూరించినట్లు పురాణాలు చెబుతున్నాయి.

**పూజ గదిలో దక్షిణావర్త శంఖం :** సిరి సంపదలు చేకూరాలంటే పూజా మందిరంలో దక్షిణావర్త (బనమూరి)శంఖం ఉంచాలని శాస్త్రాలు చెబుతున్నాయి.అంటే కుడివైపునుంచితెరచుకుని ఉండే శంఖమన్నమాట. దీన్ని లక్ష్మీదేవి నివాసంగా చెబుతుంటారు.ఈ శంఖం ఉన్న చోట శ్రీమహాలక్ష్మి కొలువైఉంటుందని శాస్త్రంచెబుతోంది.అందుకే పూజగదిలో దీనిని ఉంచి,అనునిత్యం పూజించాలని చెబుతారు. ఫలితంగా దారిద్ర్యం వదిలిపోతుంది. అదే విధంగా శంఖంలో పోసిన తీర్థాన్ని స్వీకరించడం వల్ల వ్యాధి బాధలు కూడా నశిస్తాయి.దిష్టిలోనివారణలో కూడా శంఖాన్ని మరియు నల్లదారంతోకలపిఇంటికి కడతారు.పశువులకు కడతారు.

**ఫలితాలు :** శంఖాన్ని ఊదినట్లయితే ప్రాణాయామం చేసినంత వ్యాయామం శరీరానికి కలుగుతుంది. శంఖాన్ని ఊదితే గుండె ఆరోగ్యం బాగుంటుంది. మెదడు చురుకుతనం వృద్ధి చెందుతుంది. ఊపిరితిత్తు పనితీరు, శ్వాసక్రియ బాగుంటుంది. శంఖం ఊదడం వల్ల గృహ ఆవరణలోని దుష్టశక్తులుదూరంగాపారిపోతాయి. దీనిని పూరించేటప్పుడు వెలువడే కంపనాలతో వాతావరణంలో ఉండే రోగకారకాలైన క్రిములు నశిస్తాయి. శంఖారావం వల్ల మనిషిలో తమో, రజో గుణాలు నశించి సత్వగుణం పెరుగుతుందంటారు. అందువలనే శంఖాన్ని పూరించడం వల్ల గాని, ఆ ధ్వనిని వినడంవలన గాని ఆరు నెలల పురాణ శ్రవణం విన్న ఫలం, వేదఘోష విన్న ఫలం దక్కుతాయంటారు.

– డా. యాతగిరి వేంకట పరశురామ్

# జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశం



రావులపాలెం, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ సమావేశం శనివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పార్టీ సమన్వయం,నాయకత్వ బలోపేతం, రాష్ట్రంలో కక్ష సాధింపులపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వంపై ఏ విధంగా ముందుకు వెళ్లాలని దానిపైన, ధాన్యం కొనుగోలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులు పైన తదితర అంశాలపై విశ్లేషణాత్మకం గా చర్చించినట్లు తెలుస్తుంది. ఇది పార్టీ అధ్యక్షుడు అయిన మొదటి సమావేశం కావడం కావడంతో ఈ సమావేశానికి అందరూ హాజరై ముచ్చటిచ్చినట్లు తెలుస్తుంది.ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ శ్రీ పినిపే విశ్వరూప్, పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ కుడుపూడి సత్యనారాయణ,మండపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఏమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు, రాజోలు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రామచంద్రపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ముమ్మిడివరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పొన్నాడ సతీష్, పి.గన్నవరం మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

# తాగుడుకు వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ అవగాహన ర్యాలీ




**కాకినాడ, మేజర్‌న్యూస్** : కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో గల టైచి ఇండస్ట్రీస్ నందు కాకినాడ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారులచే మద్యం తాగుడుకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు అనంతరము ర్యాలీ నిర్వహించారు. మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామలు పై ఏర్పాటు చేసిన కేర్ జిల్లా కమిటీ మరియు కాకినాడ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో, తక్కువ కాలంలో ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావాలు చూపించే మద్యం తాగడంపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు మరియు డి-ఎడిక్షన్ సెంటర్, నవోదయ వారు నాటుసారా నిర్మూలన కార్యక్రమంను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నార్త్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామమోహన రావు, ఎస్సై వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు అవసరమైన చర్యలు చేపట్టాలి



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఉద్యాన రైతులకు అన్ని విధాల మేలు చేసే ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ జిల్లాలో 6వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి..అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. 0-6 వయసు చిన్నారులకు ఆధార్ నమోదు చేయడం, కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణానికి చేపట్టాల్సిన చర్యలు, పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ వర్గాల ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, గృహ నిర్మాణాల పురోగతి, యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్.. జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ దిశ నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తక్కువ పెట్టుబడితో ఎక్కువ రోజులు పాటు దిగుబడినిచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు జిల్లాలోని ఉద్యాన రైతులను ప్రోత్సహించాలన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో 6 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, ఈ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు అవసరమైన చర్య చేపట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు తప్పనిసరిగా నీటీ గుంతలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. 5 ఎకరాల లోపు సాగు చేసే చిన్న రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటేందుకు తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే ఉద్యాన రైతులకు వేగంగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయడంతో పాటు డీఆర్డీఏ, మెప్మాల ద్వారా స్వయం ఉపాధి మహిళలకు తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. బోర్ల ద్వారా వరి పంట సాగు చేసే రైతులు, మల్బరీ పంట సాగు చేసే రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ సూచించారు. గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర మెటీరియల్ అందుబాటులో ఉందని, లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి గ్రౌండింగ్ అయిన ప్రతి ఇల్లు నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పనిచేయాలన్నారు. చివరి దశకు చేరుకున్న గృహాలను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు వారికి నిర్దేశించిన సమయానికి కట్టక పోయినా, సక్రమంగా నిర్మించక పోయినట్లయితే వారికి మెమోలు జారీ చేసి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రానున్న నెల నుంచి తొలకరి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన కౌలుదారులందరకు సీసీఆర్సీ (క్రాప్ కల్టివేటెడ్ రైట్ కార్డ్) కార్డులు మంజూరు చేయాలన్నారు. మండలం రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న రైతుల వివరాలు పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా సీసీఆర్సీ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో ఎస్సీ వర్గాల ప్రజలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ పెట్టుకోవడానికి వీలు లేని వారికి అందరికీ ఒకేచోట ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు తీరును రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పర్యవేక్షిస్తున్నందున అధికారులు మరింత శ్రద్ధ వహించి సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

0-6 మధ్య వయసు ఉన్న చిన్నారులందరికీ వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లావాసులు భాగస్వామ్యం అయ్యేలా ప్రతి ఒక్కరితో రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఈ నెల 26 నుంచి వివిధ అంశాలపై గ్రామ, మండలం, జిల్లా స్థాయిల్లో వివిధరకాలపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న కార్యక్రమం కాకినాడ జిల్లాలో జూన్ ఆరుననిర్వహించడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. మండల స్థాయిలో జరిగే యోగ కార్యక్రమాలు, పోటీలు సక్రమంగా జరిగేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు, వివిధశాఖ జిల్లాస్థాయిఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్ పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఉన్న అన్నా క్యాంటిన్‌ను శనివారం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించి, ఆహార నాణ్యతను, క్యాంటిన్‌లో వసతులపై అక్కడ ఉన్న వినియోగదారులతో మాట్లాడి అభిప్రాయాలను తీసుకున్నారు.

అన్నా క్యాంటిన్‌లో అధికారులు నిత్యం ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, ఆయన తెలిపారు. నోడల్ ఆఫీసర్ నిత్యం క్యాంటిన్ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శానిటేషన్ పనులను పరిశీలించి, పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

### ఆరవ రోజు ప్రశాంతంగా

## ముగిసిన ఏపి ఈఏపిసెట్-2025

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఆరవ రోజు మే 24వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు.

| AP EAPCET 2025_24th May 2025 Attendance Summary | | | |
|---|---|---|---|
| District | 24th May Shift 1 Alloted | 24th May Shift 1 Present | 24th May Attendance Percentage |
| ANAKAPALLE | 94 | 89 | 94.68 |
| ANANTAPUR | 1667 | 1585 | 95.08 |
| ANNAMAYYA | 982 | 938 | 95.52 |
| BAPATLA | 343 | 332 | 96.79 |
| CHITTOOR | 617 | 585 | 94.81 |
| EAST GODAVARI | 992 | 954 | 96.17 |
| ELURU | 489 | 474 | 96.93 |
| GUNTUR | 2161 | 2063 | 95.47 |
| Hyderabad | 564 | 347 | 61.52 |
| KAKINADA | 901 | 862 | 95.67 |
| KONASEEMA | 403 | 388 | 96.28 |
| KRISHNA | 507 | 494 | 97.44 |
| KURNOOL | 1250 | 1192 | 95.36 |
| NANDYAL | 528 | 507 | 96.02 |
| NTR | 3916 | 3663 | 93.54 |
| PALNADU | 922 | 902 | 97.83 |
| PRAKASAM | 1181 | 1129 | 95.60 |
| SRI POTTI SRIRAMULU NELLORE | 892 | 860 | 96.41 |
| SRI SATHYA SAI | 103 | 99 | 96.12 |
| SRIKAKULAM | 942 | 908 | 96.39 |
| TIRUPATI | 1755 | 1673 | 95.33 |
| VISAKHAPATNAM | 3271 | 3121 | 95.41 |
| VIZIANAGARAM | 1112 | 1065 | 95.77 |
| WEST GODAVARI | 1173 | 1118 | 95.31 |
| YSR | 1310 | 1262 | 96.34 |
| Grand Total | 28075 | 26608 | 94.77 |

శనివారం ఒక సెషన్‌కు మాత్రమే పరీక్ష నిర్వహించినట్లు తెలియజేశారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఆరవ రోజు శనివారం ఉదయం 28075 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26608 మంది పరీక్షకు హాజరయ్యారని, 1467 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. మొత్తం 94.77 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఆరవ రోజు శనివారం ఉదయం 901 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 862 మంది పరీక్షకు హాజరయ్యారని, 39 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 95.67 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి 25% వెయిటేజీ మార్కులను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా తీసుకోనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు కాకుండా ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, డిప్లమో మరియు ఇతర బోర్డులకు చెందిన 10+2 విద్యార్థులు తమ ఇంటర్ మార్కులను ఏపి ఈఏపిసెట్-2025 వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in ద్వారా డిక్లరేషన్ ఫారంలో అప్‌లోడ్ చేయవలసి ఉంటుందని, తద్వారా వారికి ర్యాంకులు కేటా యించడం జరుగుతుందనికన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు.ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి ర్యాంకుల ప్రక్రియ చేయడానికి 25% వెయిటేజీ ఉంది కాబట్టి పరీక్షకు హాజరైన ఇతర బోర్డుల విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు తప్పనిసరిగా తమ మార్కులకు అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.

### ఏజెన్సీలో తృటిలో తప్పిన

## భారీ ప్రమాదం

- అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ప్రయాణీకులు సురక్షితం



రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం మండలం పరిధిలో శనివారం పెద్ద ప్రమాదం నుండి ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా తప్పించడంతో ప్రయాణీకులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.సుమారు 50 మంది ప్రయాణికులతో భద్రాచలం నుండి కాకినాడ ఎక్స్ ప్రెస్ బస్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఏమాత్రం ఆదమరిచినా లోయలో పడి పోవాల్సిన బస్సు అదుపు తప్పి చెట్టును ఢీకొని ఆగింది. ఎంతో చాకచక్యంగా చెట్టును గుద్ది డ్రైవర్ బస్సును ఆపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద మలుపులో ఈ ప్రమాదం జరిగింది. ఇసుక లారీని తప్పించబోయి చెట్టును గుద్దుకుని కాకినాడకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు నిలిచిపోవడంతో పెద్ద గండం తప్పింది. బస్సు భద్రాచలం నుండి కాకినాడ వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ఎవరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్‌లోని ప్రయాణీకులు ఇతర వాహనాల్లో వెళ్లిపోయారు.

# సమష్టి భాగస్వామ్యంతో యోగాంధ్ర మాసోత్సవాలను విజయవంతం చేయాలి



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ స్ఫూర్తితో ఆరోగ్యకరమైన స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్సవాలను ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని జిల్లాలో ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు సుమారు 100 మంది మాస్టర్ ట్రైనీలతో రెండు రోజులపాటు 5సెషన్లలోనిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజులపాటు మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు .ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, ఒక్కో ట్రైనర్ ఒక సెషన్కు కనీసం 50 మందితో యోగాభ్యసనం చేయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో కోనసీమ జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేద్దామన్నారు. దేశ ప్రధాని చొరవతో యోగా విశ్వవ్యాప్తమైందని, ఐక్యరాజ్యసమితి తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయని, ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధానమంత్రి హాజరు కానున్నట్లు తెలిపారు. మన భారతీయ వార సత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి శారీరక, మానసికఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, కళాకారులు, రైతులు, విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, మాజీ సైనికులు, విభిన్న ప్రతిభావంతులు, లాయర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధిహామీ శ్రామికులు, అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, వైద్యులు, మత్స్యకారులు,కాలేజీ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు,దేవాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, సెలబ్రిటీలతో రోజువారీగా థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్తో యోగాభ్యసన కార్యక్రమాలు నేటి నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామ, మండల, డివిజన్, మున్సిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలు,ప్రముఖ దేవాలయాలకు, సందర్శనకు వచ్చే యాత్రికులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యోగాచరణను జీవితాంతం తమ జీవనశైలిలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ, వార్డు మండల స్థాయిలో యోగాపై వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పథక సంచాలకులు, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, జిల్లా ఆయుష్ వైద్య అధికారి విజయ్ కుమారి, యోగా ట్రైనర్లు, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,58,500/-, అన్నదాన విరాళాల ద్వారా రూ. 80,130/-లు, కేశఖండనద్వారారూ. 6,200/-, తులాభారం ద్వారా రూ. 250/-లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 26,100/-మొత్తం రూ. 2,71,080/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.వేదపండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల 27,28,29 తేదీలలో కడప జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి విజయవంతం చేసేందుకు కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళాలని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు.తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కటకంశెట్టి బాబి మాట్లాడుతూ తెలుగువారి హృదయ స్పందనలోనుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఏర్పాటుచేసిన పార్టీని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థవంతంగా నడిపిస్తున్నారని, అటువంటి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు కడపలో జరగనున్న నేపధ్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి వెళ్ళేందుకు తానే స్వయంగా బస్సులు, కడప ప్రాంతంలో వసతులు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. 26వ తేదీ మధ్యహ్నం 12 గంటల తరువాత కడప వెళ్ళేందుకు బస్సులు ఏర్పాటుచేయడం జరిగిందని, మహానాడు కు వచ్చే వారు 88867 67175 నెంబరుకు ఫోన్ చేసి తమ యొక్క వివరాలు తెలపాలని అన్నారు. కావునా 26వ తేదీన భారీ ర్యాలీగా కాకినాడ రూరల్ నుండి కడపలో జరిగే మహానాడుకు ప్రతిఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ మండల అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాస్, చోడిశెట్టి కృష్ణ, ధవులూరు కృష్ణకాంత్, రాజేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూదరుల అరెస్ట్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం సూరంపాలెం రోడ్ జగనన్న కాలనీలో జూదం ఆడుతున్న వారిపై పెద్దాపురం ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేసి, ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 12,420లు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు.

# పేకాటపై పోలీసులు దాడి



**– ఆరుగురు అరెస్ట్**

**తుని రూరల్, మేజర్ న్యూస్ :** తుని మండలం లోవ గ్రామంలో పేకాట ఆడుతున్నవారిపై తుని రూరల్ ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేసి, ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 3,800లు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుని రూరల్ ఎస్సై శ్రీకృష్ణమాచార్యులు తెలిపారు.

# చోరీకి గురైన బంగారం... 4 గంటల్లో రికవరీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చోరీకి గురైన 22 కాసుల బంగారాన్ని ఫిర్యాదు అందిన 4 గంటల్లో కాకినాడ 2వ పట్టణ పోలీసులు రికవరీ చేశారు. బాధితురాలు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, కాకినాడ 2వ పట్టణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు ఇలా వున్నాయి...కాకినాడ 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని, విద్యుత్ నగర్ ఎస్‌బిఐ కాలనీలో వి.మణి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. నిన్న ఉదయం 10.30 గంటలకు ఇంటికి తాళం వేసి ఆమె విధులకు హాజరై తిరిగి సాయంత్రం 5.30 గంటలకు ఇంటికి రాగా ఇంట్లో బీరువాలో దాచుకున్న 22 కాసుల బంగారు ఆభరణాలు, ఇతర వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి వెంటనే 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసి, వెంటనే సిబ్బంది, క్లూస్ టీమ్‌తో నేర స్థలమునకు చేరుకొని, క్లూస్ సేకరించి, 4 గంటల వ్యవధిలో కేసును ఛేధించి, ముద్దాయిని పట్టుకొని, దొంగిలించిన బంగారు నగలను స్వాధీనం చేసుకొనినారు. అతితక్కువ సమయంలో కేసును ఛేధించినందుకు ఫిర్యాదుదారు రాలు సంతోషంతో జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌కి, 2వ పట్టణ సిఐ అప్పలనాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. కాకినాడ 2వ పట్టణ సీఐ అప్పలనాయుడును, సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ అభినందించారు.

# నిర్వాసితుల సమస్యలపై సమీక్ష నిర్వహించాలి



**– పోలవరం ప్రాజెక్టు సందర్శించిన గిరిజన నేతలు**

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల్లో గిరిజన సంఘం నాయకులు పర్యటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు జిల్లాలకు చెందిన దేవీపట్నం, చింతూరు, వి.ఆర్. పురం, కూనవరం, ఏటపాక, పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పరిధిలోని 222 పంచాయతీలోని 373 గ్రామాల్లో 1,06,006 కుటుంబాలను సంపూర్ణంగా నీట ముంచుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాలలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లోత రామారావు, కిల్లో సురేంద్ర ఆధ్యర్యంలో నాయకులు పర్యటించారు.

అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

పోలవరం ప్రాజెక్టులో బ్యాక్ వాటర్ పెరుగు తుండడంతో ముంపు ప్రాంతాల్లో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ గిరిజన సంఘం బృందం శనివారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పరిధిలోని 8 మండలాల్లో 222 పంచాయతీలో 373 గ్రామాల్లో 1,06,006 కుటుంబాలను సంపూర్ణంగా నీట ముంచుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రభుత్వం చొరవ చూపుతుందని, అలాగే నిర్వాసితుల సమస్యలు పరిష్కారంలోను చొరవ చూపాలన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కుటుంబాలు ఆదివాసులు ఇతర ప్రజలు జలసమాధి చేస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఒక్కసారి ప్రభుత్వం రివ్యూ సమావేశం ఏర్పాటు చెయ్యలేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వసితులు కోసం రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో బ్యాక్ వాటర్ పెరగడంతో భవిష్యత్ లో ముంపు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం తక్షణమే ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు శాంతరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై సమీక్షించిన ఎంపిడిఓ



పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 21 నుండి నిర్వహించబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ డి.శ్రీలలిత శనివారం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, హెూమియో వైద్యురాలు మాధవీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ తెలుపుతూ 24, 25 తేదిలలో టిఓటిలకు వర్చువల్ శిక్షణా కార్యక్రమం, అనంతరం ప్రతీ గ్రామ సచివాలయం నుండి ఎంపిక చేసిన 7గురు శిక్షకులకు 27వ తేది నుండి 31వ తేది వరకు పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునని, ఎంపిడిఓ తెలిపారు. జూన్ 3వ తేది నుండి గ్రామాలలో 18వ తేది వరకు 50మంది చొప్పున యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడునని దీనిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపడిఓ త్సలికి దొరబాబు, సూపరింటెండెంట్ ఎం.సత్య నారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణ మూర్తి, బషీర్,భార్గవ్, జానీఖాన్, ఈశ్వరరావు, బి.వి.వి.రమణ, శ్రీనివాసరావు, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్ రాజులమ్మ పార్థివదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి దంపతులు

**–కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని కింద్ర కాలనీ గ్రామంలో అంగన్వాడి వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రాజులమ్మ(46) అనారోగ్యం తో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దంపతులు శనివారం మృతిరాలు రాజులమ్మ స్వగ్రహంలో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కూటమి నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# శ్రీ సంస్థానం భూములకు బహిరంగ వేలంపాట నిర్వహించాలి



**– పిఠాపురం టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎన్ వర్మ**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పేద పిల్లల చదువుల నిమిత్తం పిఠాపురం మహారాజు వారు ఇచ్చిన శ్రీ సంస్థానం భూముల లీజుకు బహిరంగ వేలం నిర్వహించాలని పిఠాపురం టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వి ఎస్ఎన్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల నుండి పిఠాపురం పట్టణానికి వచ్చి చదువుకునే విద్యార్థులు కోసం 511 ఎకరాలు భూమి శ్రీసంస్థానంపేరిట దానమిచ్చారని, 2013 వరకూ సుమారుగా 6లక్షలు ఆక్షన్ రసీదులు చూపించి,ఈ భూములు వేలం లేకుండా ఇచ్చేసారన్నారు. 2015లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో... నన్ను కూడా మిగతా రాజకీయ నాయకుల వలె ప్రలోభ పెట్టడానికి చూసారని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా శ్రీ సంస్థానం భూముల వద్ద పోలిసు బందోబస్తు పెట్టి పబ్లిక్ వేలం పాట పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 511 ఎకరాలకు గాను వేలం పాటలో రూ.55లక్షలు రావడం జరిగిందని,ఆనిధులను పేద విద్యార్థులకు ఉపయోగించడం జరిగిందని పేర్కొన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విధానాన్ని భ్రష్టు పట్టించిందని, ప్రస్తుతం కూడా వేలం పాటను వాయిదా వేయడంపై అనుమానాలు వస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ అవినీతికి తాఉండదని, అటువంటివి జరిగితే ఊరుకోమని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ విధంగా బహిరంగ వేలం ఉండేదో అదే విధంగా పోలిస్ బందోబస్తు పెట్టి బహిరంగ వేలం పెట్టాలన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రకారం సిరి సంస్థానం 511 ఎకరాలకు సుమారు రూ. 2కోట్ల మేర శ్రీ సంస్థానానికి వస్తుందని, సంస్థానాన్ని నిలబెట్టె భాధ్యత అధికారులకు కలదని, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆదర్శగా చర్యలు చేపట్టాలని, అప్పుడే పిఠాపురం మహారాజా వారు ఏదైతే ఆశయం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిల్లి చిన్న, సోము సత్యనారాయణ, నామ దొరబాబు,సూరవరపు సుబ్బారావు మరియు కోరుప్రోలు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు శనివారం వేసవివిజ్ఞాన తరగతులు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే ఉదయం 8 గం.ల నుండి 8:30గం.ల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 8:30 గం.ల నుండి 9:30 గం.ల వరకు డిఆర్‌డిఎ శిక్షణా నిపుణులు ఎం.సత్యబాల విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఆటలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. 9:30 గం.ల నుండి 10:15గం.ల వరకు విశ్రాంత ఉపాధ్యాయులు బి.సూర్యనారాయణ విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ మరియు ఓరిగామిపై శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులచే రకరకాల బొమ్మలు తయారు చేయించడం జరిగినది. 10:15 గం.ల నుండి 10:25 గం.ల వరకు విద్యార్థినీ విద్యార్థులకు విరామం అల్పాహారం పంపిణీ చేయడం జరిగినది. 10:25 గం.ల నుండి 11:00 గం.ల వరకు విద్యార్థినీ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై ఎ.శివకృష్ణ శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, జి.దుర్గా ప్రసాద్, వి.అరుణ, కె.ప్రియదర్శిని మరియు స్థానిక పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు 40 మంది పాల్గొనడం జరిగినది.

## పవన్ కళ్యాణ్ తమ సమస్యలు పరిష్కరించాలని వినతి

**–పిఠాపురం జనసేన నాయకులకు వినతి పత్రం అందించిన ఉద్యోగులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమ సమస్యలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగపు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పిఠాపురం జనసేన నాయకులకు వినతిపత్రం అందించారు.మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... శనివారం కాకినాడ నుండి పాదయాత్రగా పిఠాపురం జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.స్థానిక జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్ మరియు ఇతర నాయకులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... చాలీచాలని జీతాలతో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచిన విధంగానే తమకు కూడా జీతాలు పెంచాలని అభ్యర్థించారు. తక్కువ జీతానికి పనిచేస్తున్న తమకు ప్రభుత్వ ఉద్యోగులు అన్న కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వినతి పత్రం స్వీకరించిన స్థానిక జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్ మాట్లాడుతూ... మీరు రావాల్సిన చోటకే వచ్చారని, మీ యొక్క సమస్యలను పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కు తెలియజేస్తామని, ఆయన మీ సమస్యలను పరిష్కరించే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తారని, మీకు ఖచ్చితంగా మంచి జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగపు ఆప్కోస్ ఉద్యోగులు, స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం





**- భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు**
**- వర్షంలో కూడా భక్తులు ప్రదక్షణలు**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా మాడవీధుల్లో భక్తులు ప్రదక్షిణలు కూడా చేశారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సీఐ విద్యాసాగర్ ఎస్సై ఎస్.రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి ఆదాయం రూ.53 లక్షలు సమకూరింది.

## కోవిడ్ నిబంధనలు పాటించాలి -వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ



**రాజానగరం,మేజర్‌న్యూస్** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలో కోవిడ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. శనివారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూనివర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్ తో వీసీ సమావేశమై పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కరోనా కేసులు మరలా నమోదవుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, శానిటైజర్లతో చేతులు శుభ్రం చేసుకోవడం వంటి కోవిడ్ నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం కాకినాడ తాడేపల్లిగూడెం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలు కోవిడ్ జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూచించిన నియమ నిబంధనలపై అందరికీ అవగాహన కల్పించి స్వీయ పరిరక్షణతో కోవిడ్ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రాంగణ కళాశాలలు, అనుబంధ కళాశాలలు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని కళాశాలలు మొక్కలు నాటి పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎక్కువ మంది యువతను యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. నెల రోజులు పాటు వినూత్న రీతిలో యోగాంధ్ర ప్రోగ్రాం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామదేవత డబ్బు గోల్‌మాల్



**- బోడసకుర్రు సొసైటీ మాజీ అధ్యక్షునిపై ఫిర్యాదు**
**- విచారణలో రూ.5 లక్షలు ఇవ్వాల్సి ఉందని నిర్ధారణ**

**అమలాపురం,మేజర్‌న్యూస్** : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామదేవతలు మహంకాళమ్మ, గంగాలమ్మ అమ్మవార్లకు చెందిన డబ్బును శ్రీవెంకటేశ్వర సాండ్‌క్వారీ బోట్స్‌మెన్స్ అండ్ ఫిషర్‌మెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ పూర్వపు అధ్యక్షుడు చింతా శ్రీను కాజేశారని ఆ గ్రామానికి చెందిన సంగాని భేతాళస్వామితోపాటు సొసైటీ సభ్యులు, గ్రామస్తులు సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగ్రామంలో అల్లవరం పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం అల్లవరం ఎస్సై తిరుమలరావు బోడసకుర్రు గ్రామంలోని పల్లిపాలెంలో సొసైటీ సభ్యులను, గ్రామస్తులను విచారించారు. అయితే గ్రామ దేవతలు అయిన మహంకాళమ్మ, గంగాలమ్మ అమ్మవార్ల జాతర, దీప ధూప నైవేధ్యాలకు పలు సంస్థలు, దాతల ద్వారా రూ.5 లక్షల సొమ్ము ఆదాయంగా లభించిందని, అయితే ఈ ఆలయ నిర్వాహణ బాధ్యతలు ఆ సమయంలో ఎవరు సొసైటీ అధ్యక్షులుగా కొనసాగేవారో వారే నిర్వహించేవారని తెలిపారు. ఈ బాధ్యతలు స్వీకరించిన అప్పటి అధ్యక్షుడు చింతా శ్రీను తన సొంత అవసరాలకు వాడుకుని అమ్మవారి ఆలయ నిర్వాహణకు నేటికీ ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారని వారు ఆరోపించారు. గ్రామ దేవతకు చెందిన సొమ్మును ఇలా దుర్వినియోగం చేసిన చింతా శ్రీనుపై చట్టపరమైన చర్యలు తీసుకుని కాజేసిన డబ్బును తిరిగి ఆలయానికి ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే గతంలో పలుసార్లు ఇదే విషయంలో గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి నిలదీశామని, అయితే ఈ డబ్బును తాను వాడుకున్నానని, దఫదఫాలుగా తిరిగి చెల్లిస్తానని పెద్దల సమక్షంలో హామీ ఇచ్చినా నేటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. 2012-19 మధ్య కాలంలో అధ్యక్షునిగా ఉన్న శ్రీను ఆ తరువాత పదవికాలం ముగిశాక కూడా అమ్మవార్ల డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉందని తెలిపారు. దీనిపై అల్లవరం ఎస్సై తిరుమలరావును వివరణ కోరగా గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రామంలో విచారణ చేపట్టగా సదరు పూర్వపు సొసైటీ అధ్యక్షుడు రూ.5 లక్షల వరకు ఇవ్వాలని విచారణలో తేలినట్లు ఆయన తెలిపారు. గ్రామదేవత డబ్బులు తన సొంత అవసరాలకు వాడుకోవడం, వాడుకున్న డబ్బులు తిరిగి చెల్లించకపోవడం, పదవీ కాలంలో కనీసం ఈ సొమ్మును రికార్డులో చూపించుకోవడం చూస్తుంటే అమ్మవారి నిధులు ఇంకెంత దుర్వినియోగం అయ్యాయో అంటూ గ్రామస్తుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## విద్యార్థులకు కథలు, పుస్తక పఠనంపై అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్ధులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. అలాగే సాహిత్యంపై, పద్యపఠనంపై ఆశక్తిని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య,విద్యార్ధులు,పాఠకులుతదితరులు పాల్గొన్నారు.

## జిసిసి మేనేజర్‌గా గౌరమ్మ



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్** : రాజవొమ్మంగి జిసిసి మేనేజర్‌గా కేగౌరమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే కార్యాలయంలో ఇప్పటివరకు అకౌంటెంట్‌గా విధులు నిర్వహించిన గౌరమ్మకు పదోన్నతి కల్పించారు. అలానే సీనియర్ సేల్స్ ఉమెన్‌గా సూపర్ బజార్ నిర్వహిస్తున్న డి.మాత యమ్మకు కార్యాలయ అకౌంటెంట్‌గా పదోన్నత కల్పించడం జరిగిందని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ గౌరమ్మ తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ మేనేజర్ గా విధులు నిర్వహించిన విజయలక్ష్మి అడ్డతీగల బదిలీపై వెళ్లారు.

## యోగాసనాలపై పోటీలు



**కాకినాడ, మేజర్ న్యూస్** : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం స్టూడెంట్ ఎమినిటీస్ భవనంలోని యోగా శిక్షణా కేంద్రంలో జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, చిన్నారులకు, పెద్దలకు యోగాసనాలపై పోటీలు నిర్వహించారు. ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ సూచనల మేరకు యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా జెఎన్‌టియుకెలో నెల రోజుల పాటు మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు విద్యార్థులకు, చిన్నారులకు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి, ప్రజలకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. అలాగే నెల రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతీ శనివారం యోగాకు సంబంధించి పలు అంశాలపై పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 31వ తేదీన యోగా ప్రదర్శన, జూన్ 7వ తేదీన యోగా థీమ్ సాంగ్ పోటీలు, జూన్ 14వ తేదీన రంగోలి మరియు చిత్రలేఖన పోటీలు, జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో అతిథులు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సెల్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్, యోగా శిక్షకురాలు డా.సిహెచ్.సుధాదేవి, న్యాయ నిర్ణేతలు, విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.